జగనన్నతోనే పేదరిక నిర్మూలన సాధ్యం


17వ వార్డు ఇన్‌చార్జ్ నీలూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన 258 కుటుంబాలు


10వ వార్డులో కౌన్సిలర్ పెణుజూరు నాగరాజు, కృష్ణాపురం షాహీన్‌షాల ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 140 కుటుంబాలు


36, 39 వార్డుల నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన 144 కుటుంబాలు

- వైఎస్సార్‌సీపీ ఉంటేనే సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 17, 10, 36, 39 వార్డుల నుంచి 542 టీడీపీకుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ధర్మవరం: నవరత్నాల సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచిన సీఎం జగనన్నతోనే పేదరికంలేని సమాజం సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణంలోని17వ వార్డు ఇన్‌చార్జ్ నీలూరి ప్రకాష్ ఆధ్వర్యంలో 258 కుటుంబాలు, 10వ వార్డు కౌన్సిలర్ పెణుజూరు నాగరాజు, కృష్ణాపురం షాహీన్‌షా ఆధ్వర్యంలో 140 కుటుంబాలు, 36వ వార్డు కౌన్సిలర్ చింతా యల్లయ్య, 39వ వార్డు కౌన్సిలర్ కడప రంగస్వామి ఆధ్వర్యంలో 144 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి సీఎంగా జగనన్న బాధ్యతలు చేపట్టాక ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. కరోనా కష్టకాలంలోనూ జగనన్న అండగా నిలబడి ప్రతి ఒక్కరికీ సాయం అందించారన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోనే ఐదేళ్లలో నవరత్నాల పథకాల ద్వారా జగనన్న రూ.3,200 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. రూ.5 వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

పింఛన్లను ఆపించిన దుర్మార్గుడు చంద్రబాబు

వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ అందిస్తుంటే ఓర్వలేని చంద్రబాబు ఈసీకి ఫిర్యాదు చేసి పింఛన్‌లను ఇంటి వద్ద పంపిణీ చేయకుండా అడ్డుకున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టి ప్రజలకు పథకాలు అందకుండా అంతులేని అవినీతికి తెరలేపారన్నారు. ప్రస్తుతం అవినీతికి తావు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వ పథకాల సొమ్ము జమవుతోందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్లు గజ్జల శివ, చింతా యల్లయ్య, వార్డు ఇన్‌చార్జ్‌లు షేక్ చాంద్‌బాషా, బీరే కేశవ, బడన్నపల్లి కేశవరెడ్డి, బుగ్గా నాగభూషణ, బోయ నర్సింహులు, వడ్డే శ్రీన, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, తీర్థాల రమణ, సాధిక్, అమీర్‌బాషా, బాలం గోపాల్, కత్తె పెద్దన్న, అరవింద్‌గౌడ్, టైలర్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధికి ఓటేయండి


ఫ్యానుగుర్తుకు ఓటేయాలని కోరుతున్న దుద్దుకుంట కిషన్‌రెడ్డి

అమడగూరు: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గొల్లపల్లి, వడ్డిపల్లి, మహమ్మదాబాద్, కొక్కంటిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ కవితా శివశంకర్‌రెడ్డి, సర్పంచ్ సునీత, ఎంపీటీసీ వెంకటరమణమ్మ, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, సిభక్తుల్లా, రంగారెడ్డి, బాబూరెడ్డి, గోపాల్‌రెడ్డి, భాషా, అన్సర్, రాంప్రసాద్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, మీసాల నాగరాజు, మల్లికార్జున, మౌళాలీ, జహీర్, ఆదినారాయణ, గంగాద్రి, శీన తదితరులు పాల్గొన్నారు.

మంచి మనసుతో ఆశీర్వదించండి


ఎనుములపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

పుట్టపర్తి రూరల్ : మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మంచి మనసుతో ఆశీర్వదించాలని దుద్దుకుంట అపర్ణారెడ్డి కోరారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీలో ఎనుములపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హరిజన కాలనీ వద్ద నుంచి హైస్కూల్, రామాలయం వీధి, పాతూరు, బీసీ కాలనీలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: బీడిమర్రి గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం తన నివాసంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో అక్కులప్ప, రవి, నారాయణస్వామి, చిన్న రమణ, వై. నారాయణస్వామి, నీరప్ప, నాగరాజు, నల్లప్ప, ఎం. నారాయణస్వామి ఉన్నారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ముగ్గురు వలంటీర్ల రాజీనామా

ఎన్పీకుంట: ధనియానిచెరువు సచివాలయ పరిధిలో విధులు నిర్వహించే ముగ్గురు వలంటీర్లు తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వలంటీర్లు జి.శివకళ్యాణి, ఎస్.సుప్రజ, చెన్నంశెట్టి గౌతమి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆదినారాయణకు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో తాము కష్టపడి పని చేసి మరోకసారి సీఎంగా వైఎస్ జగన్, ఎమ్మెల్యే గా బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్‌ను గెలిపించుకుంటామన్నారు.

తలుపుల: బండ్లపల్లి, నూతనకాల్వ, పొలతల వాండ్లపల్లి, ఓబులరెడ్డిపల్లి, గుండువారిపల్లి, వేపమానిపేట పంచాయతీల్లోని వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, ఎంపీపీ రఫినాయక్, సర్పంచ్‌లు మల్లినాయుడు, కొండారెడ్డి, షేక్షావలి, పెద్దినాయుడుతో కలిసి వలంటీర్లు ఎంపీడీఓ మహబూబ్‌ఖాన్‌కు రాజీనామా పత్రాలు అందజేశారు.

సీపీఐకి ఇసాక్ రాజీనామా

కదిరి టౌన్: సీపీఐ కదిరి నియోజకవర్గ సెక్రటరీ ఇసాక్ శుక్రవారం ఆ పార్టీని వీడారు. కొన్ని అనివార్య కారణాలతో పార్టీకి, పదవులకు న్యాయం చేయలేనని, అందుకే పార్టీకి రాజీమానా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈమేరకు పార్టీ అధిష్టానానికి రాజీనామా లేఖను పంపినట్లు తెలిపారు.

సంక్షేమ సారథిని మరోసారి సీఎం చేసుకుందాం


అల్లుగుండు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న మక్బూల్ అహ్మద్


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న బీఎస్ మక్బూల్ అహ్మద్

- వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్

నల్లచెరువు: సంక్షేమసారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం అల్లుగుండు గ్రామంలో సర్పంచ్ బీబీ జాన్ అలీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ సంక్షమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల పాలనలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా పార్టీలు, వర్గాలకు అతీతంగా ప్రతి గడపకూ మేలు జరిగిందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని టీడీపీ సీనియర్ నాయకుడు నారాయణ అతని కుటుంబ సభ్యులు మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కదిరి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ అనిత, విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భాగ్యమ్మ శంకర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, జేసీఎస్ మండల కన్వీనర్ షమీవుల్లా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, డైరెక్టర్ ఆదిమూర్తి, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, మాధవరెడ్డి, కళ్లిపల్లి శ్రీనివాసులు, నరసింహారెడ్డి, పెద్ద మౌళాలి, లక్ష్మీపతి యాదవ్, వెంకట రెడ్డి, నాయకులు బావాఖాన్,రామాంజినేయులు, మహేశ్వర్‌రెడ్డి, శ్రీకంఠరెడ్డి, మధు, దొడ్డెప్ప, అక్బర్, ఖాసీం, రత్నశేఖర్‌రెడ్డి, కరీం,జబీవుల్లా పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇపుడు వీస్తున్నది ఫ్యాన్ గాలి

కదిరి టౌన్: తమ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా ఇపుడు వీస్తున్నది ఫ్యాన్ గాలి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐదో వార్డులో ఆ పార్టీ యువనేత కెవి. ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఓటర్లతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గాలిలో ప్రతిపక్షాల కూటమి అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌కు ఉన్న ఆదరణ చూసి జీర్ణించుకోలేని కూటమి సభ్యులు కుట్రలు పన్నుతున్నారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. విద్య వైద్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టి పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న తమ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. కార్యక్రమంలో హిందూపుర పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు జిలాన్‌బాషా, లీగల్ సెల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వేమల ఫయాజ్, శంకర్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కుణుతూరు గ్రామంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పాటిల్ చెన్న క్రిష్ణారెడ్డి, రావులచెరువు ప్రతాప్ రెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు 300కు పైగా బైకులతో ర్యాలీ చేపట్టారు. గ్రామంలోకి ఎమ్మెల్యే రాగానే పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి పూలుజల్లుతూ స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి వారి దీవెనలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యమయ్య, మండల కన్వీనర్ నులక రామయ్య, మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, సచివాలయాల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు పాటిల్ శ్రీకాంత్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సీనియర్ నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, చందమూరి నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకటరామిరెడ్డి, నారపరెడ్డి, సర్పంచ్‌లు నాగానందరెడ్డి, ఓబిరెడ్డి, రమేష్, కామిరెడ్డిపల్లి చెన్నారెడ్డి, సురేష్ గౌడ్, వినయ్‌గౌడ్ మణి, వెంకటేష్, కుణుతూరు, కామిరెడ్డిపల్లి, కట్టకిందపల్లి, పోతుకుంట, పోతుకుంట కాలనీలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'అధైర్యపడొద్దు..అండగా ఉంటా'


కురుమాలలో మణికంఠనాయక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: అధైర్యపడొద్దు..అండగా ఉంటానంటూ పలువురు అనారోగ్య పీడితులు, క్షతగాత్రులకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ధైర్యం చెప్పారు. కమ్మవారిపల్లికి చెందిన కుళ్లాయప్ప, కృష్ణమూర్తి కోనమ్మ ప్రమాదవశాత్తు ఇటీవల గాయపడి ఇంటి వద్ద కోలుకొంటున్నారు. కురుమాల గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత గిరిజాపతి భార్య సరస్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. అదే గ్రామానికి చెందిన మణికంఠనాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటివద్ద కోలుకొంటున్నాడు. శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారిని పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉన్నది అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట సహకార సంఘం అధ్యక్షులు ఏ.గంగిరెడ్డి, సర్పంచ్ లింగమూర్తి, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం మండల అధ్యక్షులు రవిప్రకాష్, నాయకులు నరసింహమూర్తి, కొక్కంటి శ్రీనివాసరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రామప్ప, జయమ్మ, రాజారెడ్డి, హబీబుల్లా, శంకర, జైనుల్లా ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

కదిరి అసెంబ్లీ స్థానానికి మూడు నామినేషన్లు

కదిరి అర్బన్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం కదిరి అసెంబ్లీ స్థానానికి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తరఫున ఒకటి, ఆయన భార్య కందికుంట యశోదమ్మ ఒక నామినేషన్ ఎన్నికల అధికారి సన్నీ వంశీకృష్ణకు అందజేశారు.

ధర్మవరం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం బీఎస్పీ అభ్యర్థిగా సాకే వినయ్ కుమార్ నామినేషన్ వేశారు. ఈమేరకు తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు.

యువకుడికి తీవ్ర గాయాలు

కొత్తచెరువు: బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లి క్రాస్ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయలయ్యాయి. ముదిగుబ్బకు చెందిన కమ్మరి నాగేంద్ర (35) కారులో రామగిరి మండలం నసనకోటకు వెళ్లి స్వగ్రామానికి బయలుదేరాడు. బుచ్చయ్యగారి పల్లి క్రాస్ వద్ద కారు వేగం నియంత్రించలేక అదుపు తప్పి రోడ్డు పక్క చెట్టును ఢీట్టాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్థిక సాయం అందజేత

నల్లచెరువు: గాజేఖాన్‌పల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త జయప్ప(49) ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరి ప్రసాద్ శుక్రవారం మృతుని గ్రామానికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, మైనార్టీ జిల్లా కార్యదర్శి నజీర్, రామాంజనేయులు, శేఖర్‌రెడ్డి మధు పాల్గొన్నారు.

శేష వాహనంపై లక్ష్మీచెన్నకేశవస్వామి

తాడిమర్రి: మండల కేంద్రంలోని లక్ష్మీ తారమ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారు శేష వాహనంపై దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాడిమర్రి సుబ్బారెడ్డి, తాడిమర్రి రమణారెడ్డి, తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల ద్రోహి 'పల్లె'

పుట్టపర్తి రూరల్ : మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి బీసీల ద్రోహి ఆ పార్టీ నేత, మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇదివరకూ బొంతలపల్లి సర్పంచ్‌గా తన భార్య ఈశ్వరమ్మ, తన అన్న మండలాధ్యక్షునిగా పనిచేశారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ గెలుపుకోసం ఎనలేని కృషి చేశామన్నారు. మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప అనుచరులమని పల్లె తమపై వివక్ష చూపుతున్నారన్నారు. నిమ్మల కిష్టప్పకు సైతం టీడీపీలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని, త్వరలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరుతామని ప్రకటించారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి


ప్రచారం నిర్వహిస్తున్న దిల్షాద్ పర్వీన్

కదిరి టౌన్: సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ బీఎస్ మక్బూల్ అహ్మద్ సతీమణి బీఎస్ దిల్షాద్ పర్వీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 10, 11వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మక్బూల్ అహ్మద్‌తోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. మైనార్టీ యువతులు ప్లకార్డులు పట్టుకొని తమ మొదటి ఓటు జగన్ అన్నకే అంటు నినాదాలు చేశారు. మున్సిపల్ మాజీచైర్‌పర్సన్ వేమల ఫర్హానా, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొమ్ము గంగాదేవి, వక్ఫ్ బోర్డు చైర్మన్ నూరుల్లా, వైఎస్సార్‌సీపీ నేత నవాజ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో యానిమేటర్ మృతి

కదిరి అర్బన్: బుగురుపల్లి సమీపంలో కటారుపల్లికి చెందిన యానిమేటర్ రామాంజులు(49) అనారోగ్యంతో మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు..గాండ్లపెంట మండలం గొల్లపల్లిలో రామాంజులు యానిమేటర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను డ్వాక్రా సంఘాల డబ్బు రూ.11 లక్షల వరకు స్వాహా చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో ఉరు వదలి హైదారబాదుకు వెళ్లిపోయాడు. కొద్ది రోజులు అక్కడే ఉండి అనంతరం కదిరికి వచ్చేశాడు. డబ్బు విషయంలో మనస్థాపం చెంది సకాలంలో తిండి తిప్పలు లేకపోవడంతో అనారోగ్యానికి గురై మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. రూరల్ మండల పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పండి

పుట్టపర్తి: ఎన్నికల్లో ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం బుక్కపట్నం మండలం మదిరేబైలు, మదిరేబైలు తండా, నాయనవారిపల్లి, రెడ్డివారిపల్లి తండా, గురివిరెడ్డి కొట్టాల, చిలకలగడ్డపల్లి తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, స్థానిక నేతలు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీటీసీ హర్షవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామనాథరెడ్డి పాల్గొన్నారు.

మక్బూల్‌ను గెలిపించుకుందాం

కదిరి టౌన్: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అమ్మద్‌ను గెలిపించుకుందామని ఆయన తనయుడు బీ.ఎస్. అఖిల్ ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన ఏడో వార్డులో కౌన్సిలర్ కిన్నెర కళ్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాఘవేంద్ర, అత్తార్ అతిక్, సాయి, అంజి, రమణ,శివ, సమీర్,రోషన్, తలహా, జావీద్, అల్తాప్,బాబా, నిసార్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయానికి రూ.50 వేల విరాళం

తలుపుల: పెద్దన్నవారిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కృష్ణ ఆలయానికి వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల హరిప్రసాద్ రూ.50 వేలు విరాళం అందించారు. శుక్రవారం తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు మర్రిరామయ్య, ఎరికలప్ప, రమణకు నగదు అందజేశారు వైఎస్సార్‌సీపీ నేత బత్తల వెంకటరమణ ఉన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం

తనకల్లు: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ కదిరి మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, నాయకులు సాదత్ అలిఖాన్ ప్రజలను కోరారు. వంకపల్లి, డేగానివారిపల్లి, చిన్న కడపలవారిపల్లిలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాయకులు శ్రీనివాసులు నాయుడు, రామాంజులురెడ్డి, గణేష్‌రెడ్డి, సంజీవ రెడ్డి దేశాయి, బైక్ భాస్కర్‌రెడ్డి, బీఎస్ తబ్రేజ్, శివరామిరెడ్డి, శ్రీకంఠారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బాబ్‌జాన్, మోహన్, ప్రకాష్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రాజారెడ్డి, రంగారెడ్డి, రాజేష్, కేశవ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, అంజినప్ప, వెంకటరమణ, రామాంజులు, దొడ్డెప్ప, బయన్న, నరసింహులు, అజినప్ప, శ్రీకంఠారెడ్డి, చిదానందరెడ్డి, జంగమరెడ్డి, తబ్రేజ్, అశోక్‌రెడ్డి, వినోద్, సమరసింహారెడ్డి, సలీం, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, అహమ్మద్, అమాన్, చాంద్‌బాషా, గోపాల్, నీలకంఠారెడ్డి, రెడ్డిపీరా, సిద్దారెడ్డి, రహంతుల్లా, ముస్తఫా, పూల శీన, విశ్వనాథ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి ఉన్నారు.

193 చెరువులు నింపడమే లక్ష్యం


రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి


రోడ్‌షోలో పాల్గొన్న అశేష ప్రజానీకం

- చెర్లోపల్లి రోడ్ షోలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: హంద్రీనీవా జలాల ద్వారా పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులను నింపడం తన జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం చెర్లోపల్లిలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, వైస్ ఎంపీపీ హనుమంత రెడ్డి, సర్పంచ్ లీలావతి, మండల కన్వీనర్ నరసారెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతితో కలిసి ఎమ్మెల్యే భారీ రోడ్ షో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధి తిరుగుతూ చేసిన అభివృద్ధి పనులు చెప్తూ చేయాల్సిన పనులను త్వరలోనే నెరవేరుస్తా అంటూ హామీలు ఇస్తూ ముందుకు కదిలారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తి నియోజక వర్గంలో 193 చెరువులు నింపడానికి చెర్లోపల్లి వద్ద వేలాది భారీ ఐరన్ పైపులు సిద్ధం చేశామని, ఎన్నికలు పూర్తి కాగానే పనులు వేగవంతం చేస్తామన్నారు. ఇందులో రైతులకు ఎటువంటి అనుమానాలు వద్దన్నారు. ఇదో బృహత్తర పథకమని దీన్ని పూర్తి చేస్తే టీడీపీ ఉండదూ, కూటమి సైతం కనుమరుగవుతాయన్నారు. అందుకే మాజీ ఎమ్మెల్యే పల్లె తనపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. గ్రామాల్లో కి వచ్చే కూటమి నాయకులను ఏమి అభివృద్ధి చేశారో నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చెర్లోపల్లి గ్రామానికే సుమారు రూ.20 కోట్లకు పైగా అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు చేశామని మరోసారి సీఎంగా జగనన్నను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంచి చేసిన వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌పై ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి, రెండవది ఎంపీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అంతకు ముందు ఉదయం నుంచి ఎమ్మెల్యే బావమరిది రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అగ్రి బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పావతి, తిప్పారెడ్డి, నాగరాజు, ఓబిరెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రచారం

పుట్టపర్తి అర్బన్: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం ఉదయం 7.30 గంటలకు నిడిమామిడి పంచాయతీలోని సూరగానిపల్లి, బుగ్గపల్లి, నిడిమామిడి, కత్తివారిపల్లి, దండువారిపల్లి, గాజులపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

ఎన్పీకుంట: వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ శనివారం మండలంలో ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 7 గంటల మరికొమ్మదిన్నె పంచాయతీలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

రెండు గడ్డివాముల దగ్ధం

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రం సమీపంలో గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో వేరుశనగ వాములు అగ్నికి ఆహుతయ్యాయి. బాధితులు తెలిపిన వివరాలు.. చెన్నేకొత్తపల్లికి చెందిన బన్యాల పెద్ద నరసింహులు, కావటి నాగేంద్ర గొర్రెల కోసం సుమారు నాలుగు బండ్ల వేరుశనగ కట్టిని కొనుగోలు చేశారు. గురువారం రాత్రి ప్రమాదవశాత్తూ గడ్డివాములకు నిప్పు అంటుకుంది. సుమారు రూ.1.5 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ధర్మవరం డివిజన్
9912220727, 9912220726, 9010593486